## మనోబంధు ఫౌండేషన్ అంబులెన్స్ సేవలను జెండా ఊపి ప్రారంభించిన ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మతిస్థిమితం లేని వారిని మానసిక వైద్యశాలకు తరలించి వారిని బాగు చేయడమే లక్ష్యంగా పనిచేస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలో సేవలు అందించి వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చిన ఫౌండేషన్ వారిని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు అభినందించారు. ఎస్పీ మాట్లాడతూ మతిస్థిమితం లేకుండా రోడ్లపై ఎవరైనా కనిపిస్తే మనోబంధు ఫౌండేషన్ నెంబర్ 9246563738 వారికి సమాచారం ఇవ్వాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. రోడ్లపై ఎవ్వరైనా మతిస్థిమితం లేకుండా సంచరిస్తున్న వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అంబులెన్సు సేవలను శనివారం నాడు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జెండా ఊపి ప్రారంభించారు. ఈ అంబులెన్స్ సేవల నిర్వాహకుడైన రామకృష్ణమ రాజును అభినందిస్తూ వారి కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉంద న్నారు. ఇటువంటి మంచి కార్యక్రమా నికి ప్రతీఒక్కరు సహకరించి తమ వంతుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనోబంధు స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకలు రామకృష్ణమ రాజు



మిగతా 2లో

18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 22 సెప్టెంబర్ 2024 | పేజీలు 10

## ప్రజా సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**ప్రజా సమస్యల పరిష్కరించడమే ప్రజావేదిక లక్ష్యం : కలెక్టర్ వెంకటేశ్వర్**

**తిరుపతి ఎద్యుకేషన్, మేజర్‌న్యూస్:**


ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ దసరి వారిగా వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులైన సందర్భంగా ఇచ్చిన హామీల్లో కీలకమైన వన్నీ నెరవేర్చి మిగిలినవి అమలు చేసేందుకు కృతనిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని రెండవ రోజు శనివారం ఆటోనగర్ ప్రాంతంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరై ప్రసంగించారు. ఆటోనగర్ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే, కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రజావేదికపేరిట జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజల తమ సమస్యలను ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తెలుసుకున్నారు. వర్షాకాలం డ్రేనేజీ నీరు ఆటోనగర్ లోకి వచ్చేస్తోందని, వీధి లైట్లు సరిగా పని చేయడం లేదని, మసీదుకు స్థలం కేటాయించాలని, ఇళ్ళరిజిస్ట్రేషన్ చేయించాలని పలువురు కోరారు. అలాగే దేవి అనే మహిళ తన పాపకు చిన్నప్పటి నుంచి ఆరోగ్యం సరిగాలేదని చెప్పగా కలెక్టర్ వెంకటేశ్వర్ స్పందిస్తూ తనను కలవాలని ఆయన సూచించారు. శెట్టిపల్లి భూ సమస్యను త్వరగా పరిష్కరించాలని చరణ్ కోరారు. వంద రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలను సమర్థవంతంగా అమలు చేసిందని ఎమ్మెల్యే చెప్పారు. వెయ్యి రూపాయలు పెంచేందుకు గత ప్రభుత్వం ఐదేళ్ళు తీసుకుంటే ఒకేసారి మాట ఇచ్చిన ప్రకారం వెయ్యి పెంచి నాలుగు ఇచ్చినఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకే దక్కుతుందని ఆయన తెలిపారు. ఆటోనగర్ ప్రాంత సమస్యలను ఖచ్చితంగా పరిష్కరిస్తామని మరో మూడు నెలల్లో మళ్లీ

మిగతా 2లో




## ఘనంగా వరసిద్ధి వినాయక పుష్పపల్లకీ సేవ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 18 వతేది బుధవారం నుంచి అత్యంత వైభవంగా జరుగుతున్న స్వామి వారి ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి వైభవంగా పుష్పల్లికి సేవపై సిద్ధి బుద్ధి సమేతుడైన వరసిద్ధి వినాయక స్వామి ఊరేగుతూ భక్తులను అలరించారు. ప్రత్యేక ఉత్సవాలలో పుష్ప పల్లకి సేవ. కల్పవృక్ష వాహనం. తెప్పోత్సవం వంటి సేవలు ప్రధానమైనవి. ఇందులో పుష్పల్లికి సేవ ఆలయ వరుస ఉభయదారులైన చిగరపల్లి గ్రామానికి చెందిన కె.భాగ్యలక్ష్మమ్మ, కాకర్లవారిపల్లి గ్రామానికి చెందిన యన్.దామోదర్ నాయుడు, వారి కుటుంబ సభ్యులు, తిరువణంపల్లి గ్రామానికి చెందిన కె.మోహన్ నాయుడు అండ్ సన్స్, వి.టి. రాజన్ అండ్ బ్రదర్స్, యం.రామనాథంనాయుడు, అగరంపల్లి గ్రామానికి చెందిన యం.రాజారెడ్డి, అడపగుండ్లపల్లి గ్రామానికి చెందిన యం.కృష్ణమానాయుడు అండ్ సన్స్, అగరంపల్లి గ్రామానికి చెందిన ఎ.నరసింహారెడ్డి సన్స్, శ్రీరాములురెడ్డి, చిత్తూరు మీ చెందిన యం.బాలకృష్ణ రెడ్డి, అండ్ కో, మోగిలిశ్వర ఏజెన్స్, జి.శేషయ్య నాయుడు అండ్ సన్స్, శ్రీరాధారం బోర్ వేల్స్, బి.కుమారేంద్ర చౌదరి సిఎ అడపగుండ్లపల్లి గ్రామానికి చెందిన యం.మనోహర్ నాయుడు, బ్రదర్స్, చింతగూబలపల్లి గ్రామానికి చెందిన జి.ఆంజనేయులు నాయుడుఅండ్ సన్స్‌లు ఉభయదారులుగా



మిగతా 2లో

## కిరాణా దుకాణాలలో గంజాయి విక్రయాలు

**చాక్లెట్ల ముసుగులో గంజాయి విక్రయిస్తున్న ముద్దాయి అరెస్టు**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** పరమ పవిత్రమైన తిరుపతి పుణ్యక్షేత్రంలో దర్జాగా గంజాయి విక్రయాలు రోజుకి పెరిగిపోతున్నాయి. ఇదివరకు గంజాయి విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా సాగిపోతున్నాయి. కానీ శనివారం జరిగిన సంఘటనతో ఏ దుకాణంలో ఎవరు గంజాయి విక్రయిస్తున్ననారో ఆ ఎడుకొండలవాడికే ఎరుక. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుపతి పట్టణం అదనపు ఎస్పీ రవి మనోహర ఆచారి, తిరుపతి డిఎస్పీ వెంకట నారాయణ పర్యవేక్షణలో వెస్ట్ సీఐ రామకృష్ణ, తన సిబ్బందితో శనివారం ఉదయం 10 గంటల సమయంలో తిరుపతి, కటికరంగడి వీధి నందు గల శ్రీరాందేవ్ ప్రొవిజన్స్ షాపు ముందర బవర్ లాల్ తులసీరాం,(42)ముద్దాయిని అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయి వద్ద ఉన్న గంజాయి మిశ్రమం కలిగి ఉన్న ప్లాస్టిక్ కవర్లను శోధన చేయగా, వాటిలో చిన్న చిన్న చాక్లేట్ల నందు గోలీల రూపంలో సుమారు రూ.86,350 విలువ గల 3200 గంజాయి మిశ్రమం కలిగి ఉన్న చాక్లెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయి వీటిని తిరుపతి పట్టణం నందు కావలసిన వారికి అమ్మేవారని తెలిసింది. ముద్దాయి వద్దకు గంజాయి వస్తున్న మార్గాలపై, ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న వారి గురించి కేసు దర్యాప్తు చేస్తున్నాము. వారిని కూడా



మిగతా 2లో




## ఘనంగా గురజాడ 163వ జయంతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** డివిజన్ పరిధిలోని పాలిచర్లవారిపాళెం ఉన్నత పాఠశాలలో గురజాడ వెంకటఅప్పారావు 163వ జయంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఉన్నతపాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గురజాడ అప్పారావు జీవిత విశేషాలు, సామాజికి సేవలో గురజాడ సేవలను కొనియాడారు. విద్యార్ధులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మాధవయ్య, సురేంద్ర, మస్తానయ్య, ప్రజేంద్ర రెడ్డి, మంజుశ్రీ, చంద్ర, సుగుణ, విద్యులత, సంధ్యారాణి, ఆదిలక్ష్మి శ్రీనివాసులు విద్యార్థులు పాల్గొన్నారు.



## మంగళంలో ఇది మంచి ప్రభుత్వం



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఇది మంచి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం మంగళంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక యువత, నాయకులు దివాకర్ రెడ్డిని సన్మానించారు.

## పొలం పిలుస్తోంది

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మరింత బలోపేతం చేయడానికి పొలంపిలుస్తోంది కార్యక్రమం పుంగనూరు మండలంలో ఈనెల 24 నుండి డిసెంబర్ 31 వరకు జరుగుతుందని వ్యవసాయాధికారి (టెక్నికల్) ఆర్.ఎస్.ఫయాజ్ భాష తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 8:30 నుండి 12 గంటల వరకు ఓ గ్రామం. మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు మరొక గ్రామంలో రైతుల పొలాల వద్దకే వెళ్లి వారికి అవసరమైన సాంకేతిక సలహాలను ఇస్తూరైతులకు ఇంకా ఏమైనా వ్యవసాయ అవసరాలు ఉన్నాయా అనే విషయాలు తెల్సుకొని ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. వారానికి 2రోజులు (ప్రతి మంగళవారం, బుధవారం) పరిధిలోని గ్రామాలలో రైతులని కలవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జిలు, వ్యవసాయ, అనుబంధం శాఖలా అధికారులు హాజరవుతారు అన్నారు.

## సీఎం సహాయనిధికి శ్రీలక్ష్మీనరసింహ విద్యాసంస్థలు విరాళం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ విద్యా సంస్థల ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయలు చెక్కును గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ థామస్ కళాశాల డైరెక్టర్ దిలీప్ కుమార్ అందించారు. అనంతరం ఏర్పాటు చేసుకోవాల్సిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు ప్రతి ఒక్కరు స్పందించడం చాలా గొప్ప విషయమని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమైన విద్యార్థులు, తల్లిదండ్రులకు, యాజమాన్యానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్స్ జమున,కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపల్ కిషోర్ డైరెక్టర్లు ధనంజయ రెడ్డి, పురుషోత్తం, వెంకటేష్ పాల్గొన్నారు.



## మండల పరిషత్ ఏఓగా మస్తాన్ బాధ్యతల స్వీకరణ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల ప్రజాపరిషత్ ఏఓగా మస్తాన్ శనివారం రోజున మండల కార్యాలయంలో బాధ్యతలు చేపట్టడం జరిగింది ఆయన మదనపల్లి నుండి ఇక్కడికి బదిలీపై రావడం జరిగిందన్నారు. ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధి కొరకు ప్రజా ప్రతినిధులు, మండల అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకెళ్తామన్నారు.

## టీడీపీకి మాజీ ఎంపీ శివప్రసాద్ సేవలు చిరస్మరణీయం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మాజీ ఎంపీ శివ ప్రసాద్ టిడిపి పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ తెలిపారు. శనివారం చిత్తూరు మాజీ పార్లమెంట్ సభ్యులు. ఎన్.శివప్రసాద్. ఐదవ వర్ధంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం నాయకులు మోహన్ రాజ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ స్వగ్రామంలో ఆయన సమాధికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజకీయ, సినిమా రంగంలో సేవలు చేయడంతో పాటు ప్రజా సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి యాదమరి మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి, మొరార్జీ యాదవ్ రబ్బీ, జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహ కార్యదర్శి పల్లేరు అమర్నాథ నాయుడు. తదితరులు పాల్గొన్నారు.



# ఇది ప్రజల ప్రభుత్వం.. ఇది ప్రజా పాలన

### పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట మండలం కుంబార్ల పల్లెలో కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా వేదికలో ఇది మన ప్రభుత్వం సంక్షోభంలోనూ సంక్షేమం కార్యక్రమంలో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. శనివారం ఉదయం వి.కోటకు చేరుకున్న ఆయనకు టిడిపి స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బాలేంద్రపల్లికి చేరుకోగానే గజమాలతో స్థానికులు స్వాగతం పలికి గ్రామంలో పర్యటించారు. ముమ్మిడేర్లపల్లిలోను ఇంటింటా కరపత్రాలు పంచులు వందరోజుల పాలనపై అందరితో మమేకమయ్యారు. అనంతరం కుంబార్ల పల్లెలో ఏర్పాటుచేసిన ప్రజా వేదికలో ఆయన ప్రసంగించారు. గత ప్రభుత్వం ప్రజా వేదికను కూల్చి పాలన మొదలుపెడితే ఈ ప్రభుత్వం 100 రోజుల్లో ప్రజలకు సంక్షేమ అందించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా వేదికలతో కార్యక్రమాలను ప్రారంభించింది. విజయవాడలో వరదల్లో ప్రజలకు తోడుగా ఉండి సీఎం చంద్రబాబు భరోసా కల్పించడానికి గుర్తు చేశారు. గత ప్రభుత్వ ఆరాచక పాలనకు చరమగీతం పాడి ప్రజాపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వ 100రోజుల పాలనపై ప్రజలతో మమేకమవుతున్నామన్నారు. గడచిన టిడిపి హయంలో బీజేపీ గ్రాంట్ ద్వారా వి.కోట మండలానికి మంజూరు చేసనరూ.140 కోట్లతో గ్రామీణ రహదారులకు తిరిగి మహర్దశ కల్పిస్తామన్నారు. అలాగే వి.కోటలో రైతుల సౌలభ్యం కోసం నిర్మించి అర్ధాంతరంగా ఆగిన కోల్డ్ స్టోరేజ్ పనులను రూ.8కోట్లతో పునర్ నిర్మించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. నియోజకవర్గంలో అటవీ సరిహద్దు గ్రామాల్లో పంట



పొలాలను ఏనుగులు నష్టపరుస్తున్నాయని వాటి కట్టడికి కర్ణాటక నుంచి కుంకి ఏనుగులు తీసుకువచ్చి రూ.16 కోట్లతో గంగవరం మండలంలో శిక్షణ నిచ్చి ఏనుగులను కట్టడి చేస్తామన్నారు. గత ప్రభుత్వంలోనే మంజూరైన ఎన్టీఆర్ గృహాలను తిరిగి నిర్మిస్తామని, ఇల్లు లేని పేదలకు ఇంటిపట్టాలు ఇస్తామన్నారు. పార్టీలకు అతీతంగా పంచాయతీలకు నిధులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి సాధ్యమన్నారు. అధికారులు పంచాయతీలకు ఇచ్చే ప్రతి పైసా తాగునీటి ఎద్దడి నివారణకు ఉపయోగించుకోవాలని సూచించారు. పల్లెలో ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖలకు సిఫార్సు చేసి తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. ఇటీవల మొగిలి ఘాట్లో రోడ్డు ప్రమాదంకు గురై మృతి చెందిన ఎం.ఎం.కుంటకు చెందిన మెహరన్ నిస్సా కుటుంబానికి ప్రభుత్వం తరపున ఐదు లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మన్ రామచంద్ర నాయుడు మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, కార్యదర్శి ఈశ్వర్, నాయకులు రాంబాబు, చౌడప్ప, శబరీష్, విశ్వనాథ్‌కుమార్, చంద్ర రెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత

### తెలుగుదేశం నేత రెడ్డి వారి గురువారెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా మన్నసముద్రం గ్రామంలో రెడ్డివారి గురువారెడ్డి ఆధ్వర్యంలో ప్రజావేదిక పేరుతో గ్రామసభ నిర్వహించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి సభలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అటు సంక్షేమాన్ని అభివృద్ధిని అందిస్తూ వృద్ధులు వితంతువులకు రూ.4వేలు పెన్షన్ వికలాంగులకు 6000 పెన్షన్ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10వేలు, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు మంచానికి పరిమితమైన వారికి రూ.15వేలు అందిస్తున్నారు. నిరుద్యోగ యువత కొరకు మెగా డీఎస్సీ 16 వేల పైచిలుకు టీచర్ పోస్టులను నిరుద్యోగ ఉపాధ్యాయుతకు కల్పించడం కల్పించడం జరిగింది. అదేవిధంగా ఒకే రోజు గ్రామాలు అభివృద్ధి కొరకు 13326 గ్రామ పంచాయతీలో గ్రామ సభలో నిర్వహించి గ్రామ అభివృద్ధికి మీ ద్వారానే ప్రణాళిక రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి సైకో పరిపాలనతో అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేసి ప్రజలకు ఐదు రూపాయలు భోజనాన్ని దూరం చేయడం జరిగిందన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసే చంద్రబాబు పరిపాలన జరుగుతున్నటువంటి మంచి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్న సముద్రం టీడీపీ ఇంచార్జీ చెరుకురు సదా శంకర్ నాయుడు, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటేష్. తులసి రామ్, చంద్ర రెడ్డి, నారాయణ తెలుగు దేశం కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవారితో ఆటలాడిన వైసీపీ నేతలను స్వామి క్షమించరు

### విచారణ పూర్తయితే జగన్, భూమన, వైవీలను అరెస్టు చేయాలి
### జిల్లా ఎస్పీకి శ్రీవారి ప్రసాదాలు అందజేసి కిరణ్ రాయల్ ఫిర్యాదు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కలియుగ దైవం శ్రీవారితో ఆటలాడే వైసిపి నేతలను స్వామి క్షమించరని, లడ్డు ప్రసాదాలను అపవిత్రం చేసిన వారు శ్రీవారి ఆగ్రహానికి గురికాక తప్పదని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ హెచ్చరించారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తప్పు చేసిన ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని శనివారం జిల్లా ఎస్పీఎల్ సుబ్బారాయుడును కలసి శ్రీవారి ప్రసాదాలు అందజేసి వినతి అందజేశారు. అనంతరం ఎస్పీ కార్యాలయం ఆవరణలో శ్రీవారి ప్రసాదాలను మీడియాకు చూపుతూ మాట్లాడారు. అత్యంత పవిత్రమైన శ్రీవారి లడ్డును గత వైసిపి ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన జగన్మోహన్ రెడ్డి, టీటీడీ ఛైర్మన్లు, భూమన కరుణాకర్ రెడ్డి, వైవి.సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డిలపై కేసులు నమోదు చేసి తిరుమల పవిత్రతను కాపాడనున్నారు. పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాలలో జంతు కళేబారాల నుంచి తీసిన కొవ్వుతో తయారుచేసిన నాసిరకం నెయ్యిని వినియోగించి ప్రసాదాలను అపవిత్రం చేశారని మండిపడ్డారు. గత టీటీడీ పాలక మండలి సభ్యులు, ఉన్నతాధికారులపై విచారణ జరిపి కారకులైన ప్రతి ఒక్కరికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడి దేవుడు ప్రసాదాన్ని కల్తీ చేసి కోట్లాదిమంది హిందువుల మనోభావాలను అధికారులు దెబ్బతీశారన్నారు. తిరుమల ఆలయాన్ని, శ్రీవారి లడ్డు పోటును సంప్రోక్షణ చేయాలని, కల్తీ నెయ్యి కొనుగోళ్లలో మాజీ ఈఓ ధర్మారెడ్డి కీలకంగా వ్యవహరించారని ఆరోపణలు చేశారు. నెయ్యి కొనుగోళ్ళలో అక్రమాలకు పాల్పడిన మాజీ ఛైర్మన్‌లను, టీటీడీ ఉన్నతాధికారులను తక్షణమే అరెస్టు చేయాలని కిరణ్ డిమాండ్ చేశారు. జనసేన నాయకులు హేమకుమార్, సుమన్ బాబు, కిషోర్, సాయి దేవ్, మనోజ్, ఆది, షరీఫ్, భాను, లోకేష్ ఎస్పీకి ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.



## శ్రీకాళహస్తి పట్టణంలో 100 రోజులలో అభివృద్ధి చేసి చూపెట్టాం

**- మీ ఇళ్ల వద్దకే సూపర్ సిక్స్ పథకాలు**

**- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**- బిజెపి నేత కోలా ఆనంద్**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం గాంధీ వీధిలో తెలుగుదేశం100 రోజు పాలనపై మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ వంద రోజుల్లోనే సూపర్ సిక్స్ లో పథకాలలో నాలుగు పథకాలు ప్రవేసపెట్టి మరో రెండు పథకాలు త్వరలో ప్రవేశపెట్టడానికి కార్యచరణ చెబడుతున్నారు. గత వైసీపీ పాలనలో అభివృద్ధి పరంగా మరో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కొలువు దీరిన వంద రోజుల్లోనే గణనీయమైన మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వంద రోజులు కూటమి పాలనలో చేకూరిన అభివృద్ధిని నేరుగా లబ్ధిదారులతో మాట్లాడేందుకుగాను సీఎం చంద్రబాబు ఇది మంచి ప్రభుత్వం పేరిట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని. వంద రోజుల్లో పేదల ఆకలి తీర్చేందుకు అన్నక్యాంటీన్లను పునరుద్ధరించడంపై ప్రజలు ఆనందం వ్యక్తంచేస్తున్నారని, వలంటీర్లు లేకపోతే పింఛన్ల పంపిణీ అసాధ్యమన్న ప్రతి పక్ష నాయకులు ఊహాగానాలను పటాపంచలు చేస్తూ వెయ్యి పెంచుతూ ప్రతినెలా ఒకటో తేదీనే సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ గంటలు వ్యవధిలోనే ప్రక్రియ పూర్తిచేస్తున్నారు, ఇలా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలె నేడు వైసీపీని తిట్టుకుంటూ కూటమి ప్రభుత్వాన్ని కీర్తిస్తున్నారన్నారు. కేంద్రం 54 వేల కోట్లు జాతీయ రహదులకు నిధులు కేటాయించడంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజతలు తెలియజేశారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ ఒకేరోజు గ్రామాలలో13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రపంచం రికార్డు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి లడ్డులో జరిగినా అవినీతిపై అగ్రహం వ్యక్తం చేశారు, అవినీతి పరులను విచారణ చేపట్టి వారిని శిక్షించే విధంగా కార్యాచరణ చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత అందరి బాధ్యత : కమిషనర్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** మనం నివసించే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ తెలిపారు. స్వచ్ఛతాహీ సేవ -2024 కార్యక్రమాల్లో భాగంగా శనివారం గిరింపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుభ్రత, ప్లాస్టిక్ లేని జీవనం అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ... శుభ్రత కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు శుభ్రత పాటిస్తూ.. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకొనేలా మిగిలిన వారికి అవగాహన కల్పించాలన్నారు. నిత్య జీవనంలో ప్లాస్టిక్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించడం ద్వారా భావితరాలకు మంచి వాతావరణాన్ని అం దివ్వగలమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత "స్వచ్ఛత ప్రతిజ్ఞ" చేయించారు. అనంతరం విద్యార్థులు, స్థానికులతో కలిసి గంగినేని చెరువు పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. పార్కులో విద్యార్థులు, నగరపాలక అధికారులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పిచ్చి మొక్కలు, వ్యర్థాలు తొలగించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, హెచ్ ఎం రమేష్ బాబు, సానిటరీ ఇన్స్పెక్టర్లు లోకానాథం, నరసింహ, వార్డు సానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.



## ఘంటసాల బయోపిక్ బెనిఫిట్ షోను తిలకించండి

**-నేడు దేవేంద్రకు తరలిరండి**

**-"ఘంటసాల ది గ్రేట్" చిత్ర నిర్మాత,దర్శకుల పిలుపు**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** చలనచిత్ర సీమలో వందల చిత్రాలకు గాత్రం అందిస్తూ.. తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారిపై పాటలు పాడిన.."ఘంటసాల ది గ్రేట్" బయోపిక్ చిత్రం ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకి బెనిఫిట్ షో కింద..స్థానిక దేవేంద్ర థియేటర్ నందు ప్రదర్శిస్తున్నట్లు ఆచిత్ర నిర్మాత,దర్శకులు పిలుపునిచ్చారు.తిరుపతి ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ అవతరణ పోరాటంలో నెల్లూరు వాసి పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్షను ముందుండి నడిపిన నాయకుడు.. ఘంటసాల అని కొనియాడారు.అలాగే స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న ఘంట సాల బ్రిటిష్ వారు వేసిన శిక్షకు జైలు జీవితం గడిపారన్నారు.ఇంతటి మహోన్నతమైన వ్యక్తి జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి తెలియాలని.. ఈ బయోపిక్ ను డిసెంబర్ 4వ తేదీ విడుదల చేయనున్నామని తెలియజేశారు.ఈ విలేకరుల సమావేశంలో చిత్ర యూనిట్ రామారావు, కోట ఆదిశేషు,జర్నలిస్టు హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## శ్రీవారి లడ్డూల కల్తీ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తు జరపాలి

**-మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ డిమాండ్**

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూల నాణ్యత పై ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై తక్షణం సిబిఐ విచారణ జరిపించాలని టిడిపి సీనియర్ నాయకురాలు, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ డిమాండ్ చేశారు.శనివారం స్థానిక ప్రెస్క్లబ్లో ఆమె మాట్లాడుతూ.. లడ్డూల తయారీలో పందికొవ్వు, ఆవు పువ్వు చేప నూనె తో కూడిన కల్తీ పదార్థాలు వాడినట్లు ఎన్డిడిబి (నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్) నివేదిక రావడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు ఆందోళన చెందుతున్నారని వాపోయారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో టీటీడీలో జరిగిన అవినీతి అక్రమాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కనుసనల్లోనే టీటీడీలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. తిరుపతి టౌన్ బ్యాంక్ ఎన్నికలు,తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికలు, అలాగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైకాపా నాయకులు పలు అక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. వాటన్నింటికీ మించి.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా శ్రీవారి ప్రసాదం లడ్డు తయారీలో కమిషన్లకు కక్కుర్తి పడి కల్తీ నెయ్యి వాడడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ దుర్మార్గపు పనిపై దేశవ్యాప్తంగా భక్తులు ప్రశ్నిస్తుంటే..వైకాపా నాయకులు ఎదురుదాడికి దిగుతున్నారని,వారికి తిరుమల పవిత్రత గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత జగన్మోహన్ రెడ్డి



81 మందితో జంబో పాలకమండలి ఏర్పాటు చేస్తే కోతులు మొట్టికాయ వేయడంతో వెనక్కు తగ్గారన్నారు. హిందూ మతం పైన ఆచారాల పైన ఏమాత్రం విలువ లేని తన బంధువులైన వైవి.సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి లను టీటీడీ చైర్మన్ లుగా నియమించుకుని.. తిరుమల పవిత్రతను దెబ్బతీశారని, టీటీడీలో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడేలా చేసిన జగన్ మోహన్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. కావున కల్తి నెయ్యి విషయంలో జరిగిన విషయంలో సిబిఐ దర్యాప్తు జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు చిన బాబు,బుల్లెట్ రమణ, కంకణాల రజనీకాంత్ నాయుడు, ఆముదాల తులసీరామ్, ఊట్ల సురేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలను దెబ్బతీసిన వైకాపా నాయకులను కఠినంగా శిక్షించాలి

**- మాజీ ఎమ్మెల్సీ దొరబాబు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** హిందువుల మనోభావాలను దెబ్బతీసిన జగన్మోహన్ రెడ్డిని, వై వి సుబ్బారెడ్డిని, ఆనాటి ఈవో ధర్మారెడ్డి పై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ అన్నారు. శనివారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మాట్లాడుతూ భారతదేశం లోని హిందువులంతా అత్యంత భక్తి శ్రద్ధలతో హిందూ మతం సాంప్రదాయాలను గౌరవిస్తూ భక్తిశ్రద్ధలతో శ్రీ వెంకటేశ్వర స్వామిని కొలుస్తారని, తిరుమల తిరుపతి దేవస్థానం లో స్వామివారిని దర్శించుకున్న అనంతరం అత్యంత పవిత్రమైన శ్రీవారి లడ్డు ప్రసాదమును భక్తులకు అందజేస్తారు. తిరుమల లడ్డును హిందువులంతా అత్యంత ప్రాధాన్యతనిచ్చి స్వామి ప్రసాదాన్ని కళ్ళకు అద్దుకొని స్వీకరిస్తారని, అలాంటి లడ్డు తయారీలో గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వం లో జగన్మోహన్ రెడ్డి, కాసులకు కక్కుర్తి పడి శ్రీ వెంకటేశ్వర స్వామిని చెంతనే పాపాలకు పాల్పడి ముఖ్యమంత్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని జంతు మాంసం నుండి, పంది మాంసం నుండి కొవ్వు పదార్థాలు, చేప నూనె, మొదలగు జంతువుల అవశేషాల నుండి తీసిన కొవ్వును కల్తీ చేసిన నెయ్యిని తిరుమలకు సరఫరా చేసి హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా క్షమించరాని నేరం చేసిన జగన్మోహన్ రెడ్డి ని, ఆనాటి టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని, ఆనాటి ఈవో




ధర్మారెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి దీనిపై సిబిఐ చే మరింత లోతైన సమగ్ర విచారణ జరిపి ఇంతటి స్వామి ద్రోహాలకు, ఒడిగట్టిన దుర్మార్గులను, హిందూ ప్రజా ద్రోహులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేవలం ఈ ఐదు సంవత్సరాలలో తిరుమలకు వస్తున్నది భక్తితో కాదు కేవలం హిందూ ప్రజల, ఓట్ల కోసం రాజకీయం కోసం మాత్రమేనని ఈ ఘటనతో రుజువైందని, వీరికి హిందువులన్న హిందూ మతం అన్న అత్యంత ద్వేషమని మరొకసారి రుజువయింది జగన్మోహన్ రెడ్డి చేసిన అపచారానికి భక్తుల మనోభావాలు దెబ్బతిని నేడు దేశవ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి ని సంఘ బహిష్కరణ చేయాలని ప్రజలు కోరుతున్నారన్నారు. ఈ సంఘటనపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయంలో సంప్రోక్షణ ఆలయం శుద్ధి చేసి హిందూ భక్తుల, హిందూ ప్రజల మనోభావాలను పరిరక్షించే బాధ్యత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకుంటారని ఈ సందర్భంగా ప్రజలకు భక్తులకు తెలియజేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, నియోజవర్గ క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి వంద రోజులు పూర్తయిన సందర్భంలో టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి మోహన్ మురళి ఆధ్వర్యంలో శనివారం ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను అంచలంచెలుగా నెరవేర్చడం ప్రజలు హర్షిస్తున్నారని ఆయన అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పోస్టర్లను తంగేలి మిట్ట, వెదురు కుప్పం ఎస్టీ కాలనీ లోఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. అదేవిధంగా మొండి వెంగనపల్లి పంచాయతీలో టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు పోటుగారి గంగయ్య ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, సచివాలయం సిబ్బంది దయాకర్, పద్మావతి, ధరణి, హైమావతి, మాజీ ఎంపీటీసీ నందిని, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురుజాడ అప్పారావు జయంతి




**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల గురజాడ అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి బాలసుబ్రమణ్యం ఆచారి మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహిత్యంలో అడుగుజాడ గురజాడదే నంటూ గురజాడ అప్పారావు గొప్పతనాన్ని కొనియాడారు. కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె సుబ్బారావు మాట్లాడుతూ తన రచనల ద్వారా సంఘసంస్కరణకు పూనుకున్న గొప్ప రచయిత గురజాడ అని కీర్తించారు. ఈ సందర్భంగా కన్యాశుల్కం నాటకం యొక్క ఘనత వివరించారు. ఇంకను ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ధనుంజయ రెడ్డి, డాక్టర్ సి ఎన్ లత మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చామంతి జగన్మోహన్ రాజును కలసిన తెలుగు యువత అధ్యక్షుడు కె.సుబ్రమణ్యం రాజు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు టీడీపీ నాయకులు రాజాం పేట పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షుడు కె.సుబ్రమణ్యం రాజు ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చామంతి జగన్మోహన్ రాజుని రాజాం పేట పార్లమెంట్ కార్యలయం నందు మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్బంగా పార్లమెంట్ అధ్యక్షుడు చామంతి జగన్మోహన్ రాజు మాట్లాడుతు పుంగనూరు నియోజకవర్గం లో టిడిపి పార్టీ గెలుపుకు కృషి చేసి ప్రభుత్వం ద్వారా ప్రజలకు చేస్తున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయడానికి నాయకులు, కార్యకర్తలు అందరు కలసి కట్టుగా పనిచేయాలని రానున్న రోజుల్లో టీడీపీ పార్టీ కి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు.టిడిపి పార్టీ అధికారం లోకి రావడానికి అందరు కలసి అండగా నిలిచారాని పార్టీ కార్యక్రమలలో చురుకుగా పాల్గొంటూ అభిమానం చూపరని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు కే.లక్ష్మణ రాజు ఎక్స్ టిడిపి కౌన్సిలర్,కే.జ్యోతి రాజు,కే.వరదరా రాజు,కే. విజయ భాస్కర్ రాజు మరియు ఎం.సుబ్రహ్మణ్యం రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం 96,987 రికవరీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, పాఠశాల అభివృద్ధి, గృహ నిర్మాణం, ఉపాధి పథకం ద్వారా980 పనులకు గాను పది కోట్లు అభివృద్ధి చేశారని దీని 17 విడత సోషల్ ఆడిట్ నిర్వహించగా దీంట్లో96987 రికవరీ చేసినట్లు పిడి రాజశేఖర్ తెలిపారు. కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయంలో సోషల్ ఆడిట్ పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిడిఓ గంగాభవాని, ఎంపీడీవో ఏపీడి శోభన్ బాబు ఎంపీడీవో, లక్ష్మీపతి, ఏపీవో జాహ్నవి ఉపాధి హామీ సిబ్బంది, సంబంధిత అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం స్వాధీనం... వ్యక్తి అరెస్ట్

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్రం లోనికి అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు పెద్దపంజాణి ఎస్ఐ సహదేవి తెలిపారు.పెద్దపంజాణి మండలం కొలతూరు గ్రామపంచాయతీ గల్లా వారి పల్లి గ్రామానికి చెందిన శ్రీరాములు కుమారుడు జగపతి అనే వ్యక్తి కర్ణాటక నుండి 96 కర్ణాటక మద్యం టెట్రా పాకెట్లను ఆంధ్రాలోనికి అక్రమంగా తరలిస్తుండగా ముత్తుకూరు గ్రామ వద్ద అతనిని అరెస్టు చేసి మద్యంతోపాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని రిమాండుకు పంపినట్లు ఆమె తెలిపారు.



## శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- బీసీవై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** బీసీవై పార్టీ అధ్యక్షులు బి రామచంద్ర యాదవ్ శుక్రవారం రోజున తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న హిందువుల అతి పవిత్రమైన దేవాలయం అంటే తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానమనిఎక్కడ వెళ్లిన చెప్పడం జరుగుతుందన్నారు అలాంటి ఆలయంలో స్వామివారి లడ్డులో జంతువులకు సంబంధించిన కొవ్వు చేపల సంబంధించిన నూనె వేసి వైయస్సార్ పార్టీ పాలనలో ఆ స్వామి వారిని అపవిత్రం చేయడం జరిగిందన్నారు దీనితో యావత్తు హిందూ సమాజం మనోభావాలు దెబ్బతినడం జరిగిందన్నారు టిటిడి ఈవోగా ధర్మారెడ్డిని పెట్టుకుని వైసిపి ప్రభుత్వ పెద్దల కనుసనల్లో పనిచేసిన టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి అవినీతికి పాల్పడి స్వామివారికి చెందిన కోట్ల రూపాయల విరాళాలను దోచుకోవడం దాచుకోవడం జరిగిందన్నారు ఇది చాలదన్నట్లు స్వామి వారి ప్రసాదం తయారు చేసే లడ్డు కేసే నెయ్యి గత ఎన్నో ఏళ్లుగా ఎవరు అధికారంలో ఉన్న నంది నెయ్యి టీడీడీకి సప్లై చేసే వారిని కానీ ఈ వైయస్సార్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కాంట్రాక్టు రద్దుచేసి తమకు ముడుపులు ఇచ్చే వారిని ఏర్పాటు చేసుకొని తద్వారా ఈ ఘాతుకానికి పాల్పడడం జరిగిందన్నారు ఇటువంటి వారిని ఏమి చేసినా తప్పు లేదని యావత్ ధర్మ సమాజం ప్రపంచమంతా కోరుకుంటున్నారు దీనిపైన ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని వారిని శిక్షించాలని కోరుతున్నామన్నారు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో పైలు కాల్చివేసిన కేసుని లాలూచీపడి కేసుని ఎఫ్ఐఆర్ కూడా వేయకుండా నీరు గార్చారు ఆ విధంగా ఈ కేసులో లాలూచీ పెడితే మాత్రం బీసీవై పార్టీ చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని పోరాటం చేయడం జరుగుతుందని హెచ్చరించారు ఇప్పటికైనా ప్రభుత్వం నీ సిగ్గుగా టీడీడీ భక్తుల మనోభావాలను కాపాడడం కోసం కృషి చేయాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో బిసివై పార్టీ నాయకులు సాంబమూర్తి రమేష్ హరినాథ్ రెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



**గూడూరు, మేజర్‌న్యూస్:** గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న "ఇది మంచి ప్రభుత్వం" పట్ల ప్రజలు ఆదరాభిమానాలు చూపుతున్నారు. ప్రభుత్వం 100 రోజులు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమం నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో నాయకులు సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్నారు. ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఒక్కో రోజు ఒక్కో మండల పరిధిలోని ఒక గ్రామంలో పాల్గొంటూ ప్రభుత్వ విజయాలను వివరిస్తూ భవష్యత్ ప్రాధాన్యతలను వివరిస్తున్నారు. ఇదే సమయంలో గ్రామాల్లో సచివాలయ సిబ్బందితో కలసి నాయకులు ఇంటింటికి వెళుతూ వివరించడం విశేషం. గూడూరు, గూడూరు మండలం. చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల పరిధిలో ఏకదాటిగా సాగుతోంది. చిల్లకూరు మండల కేంద్రంలోని శంకర గిరిజన కాలనీ, రాయలసీమ, మిక్సెడ్ కాలనీల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి"ఇది మంచి ప్రభుత్వం" వాల్ పోస్టర్లను అంటించి, గ్రామస్తులకు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని, వైసీపీ లాగా సంవత్సరానికి ?250 పెన్షన్ పెంచలేదని,చెప్పిన మాట ప్రకారం ఒక్కసారిగా 1000 రూపాయలు పెంచిన ఇచ్చిన ఘనత మా టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తిప్పటుంటపాళెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షలు ఉచ్చూరు వెంకటేవ్వర్లురెడ్డి పాల్గొన్నారు. అలాగే మోమిడిలో మేగనూరు వెంకటకృష్ణయ్య, తమ్మినపట్నంలో కోట సతీష్‌యాదవ్, వేల్పాలశ్రీంలో వెంకటేశ్వర్లు, కడివేడులో జానికిరామిరెడ్డి, కమ్మవారిపాళెంలో వెంకటేశ్వర్లునాయుడు, ఓడూరులో లీలావతివల్లిపేడులో నందకుమార్, పల్లమాల అనిల్‌కుమార్, ఉడతావారిపాళెంలో మునిశేఖర్ ఆద్వర్యంలో నిర్వహించారు. చిల్లకూరులో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొండా రామచంద్రారెడ్డి, దాసరి రామ్ ప్రసాద్, బెల్లంకొండ రాజా, వెంపులూరు శ్రీనివాసులు, కోడి బాల రమణయ్య, నావూరు సుబ్బయ్య, కొట్టు సురేష్, సీనయ్య, చిన్న, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదికేశవులు దంపతులకు ఘన నివాళి : ఎంపీ దగ్గుమళ్ళ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మాజీ ఎంపీ, మాజీ టీటీడీ ఛైర్మన్, దేశ రాజకీయాలలో తనదైన శైలిలో ముద్ర వేయడంతో పాటు చిత్తూరు ఉమ్మడి జిల్లాల ప్రగతి కోసం పాటుపడిన స్వర్గీయ డీకే ఆదికేశవులు నాయుడు, చిత్తూరు నియోజక వర్గం అభ్యున్నత కోసం అహర్నిశలు కృషి చేసిన స్వర్గీయ డీకే సత్య ప్రభ దంపతుల జయంతి సందర్బంగా వారికి ఘన నివాళులు. వారు ఏ లోకంలో ఉన్న వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్సా వాచా కర్మణా దేవుని ప్రార్థిస్తున్నాను. వారి స్ఫూర్తితో నేను కూడా చిత్తూరు పార్లమెంటు అభ్యున్నతి కోసం కృషి చేస్తాను.





## ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం : ఎమ్మెల్యే

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు గొబ్బిళ్ల కోటూరు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వంకార్యక్రమంలో పాల్గొన్న పలమనేరు శాసన సభ్యులు ఎన్. అమరనాథ రెడ్డి ఈ సందర్బంగా గ్రామస్తులు, టీడీపీ నాయకులతో పాటు అధికారులు ఆయనకు ఘన స్వాగతం తెలియజేశారు. 100 రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించడంతో పాటు నియోజకవర్గంలో జరిగిన అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పై ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ శారదమ్మ సుబ్రహ్మణ్యం గౌడ్, వైస్ ఛైర్మన్ గులషన్, కమిషనర్ రమణ రెడ్డి, తహసీల్దార్ ఇన్బనాథన్, లతో పాటు మాజీ ఏఎంసీ ఛైర్మన్ రామచంద్ర నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్.బి.సి కుట్టి, గిరిబాబు, నాగరాజు,ఖాజా పీర్, శ్రీధర్, మదన్, చాంద్బాషా, బి.ఆర్.సి కుమార్, సుబ్బ నాగయ్య,గణేష్, చెంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు పూర్తి చేసుకున్న సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యమని టిడిపి నాయకులు భువన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని శనివారం 32వ వార్డు యాదవ వీధి ప్రాంతంలో నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేసి ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం మేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు దేవరాజులు, చంద్ర, హరీ, మహేష్, సచివాలయం అడ్మిన్ రమేష్, సుధ. కవిత, మునికుమారి, సౌందర్య పాల్గొన్నారు.



## నేడు శిల్పారామంలో మెష్ ఫ్యాషన్ షో : ఏవో ఖాదర్ వల్లి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నేటి యువతకి సాంప్రదాయ వస్త్రధారణపై అవగాహన కల్పిస్తూ ఆదివారం మెగా ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నట్లు శిల్పారామం ఏవో ఖాదర్ వల్లి, విన్నర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనర్ డైరెక్టర్ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో పూర్తిస్థాయిలో ఫ్యాషన్ పై మక్కువ చూపి సాంప్రదాయాన్ని మర్చిపోతున్న క్రమంలో యువతకి పాత సాంప్రదాయాలను గుర్తు చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్, విన్నర్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మెగా ఫ్యాషన్ షో ఆదివారం సాయంత్రం 6 గంటలకు శిల్పారామం అర్బన్ హాట్ వేదికగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో పెద్ద ఎత్తున యువతులు పాల్గొని వారి స్వయంగా డిజైన్ చేసిన వస్త్రధారులను ప్రదర్శించనున్నారు. ఈనెల 27వ తేదీ ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా ముందస్తుగా ఈ షోను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేందర్ రెడ్డి పాల్గొంటారని, ఈ ఫ్యాషన్ షో కి యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఎస్వీయూ క్యాంటీన్ టెండర్ల ఖరారు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఉన్న అన్నపూర్ణ, సంపూర్ణ క్యాంటీన్లకు టెండర్లు పిలిచి దరఖాస్తులను పరిశీలించి, అత్యధికంగా కొటేషన్ చేసిన వారికి క్యాంటీన్లను మంజూరు చేశారు. ఎస్వీయూ కుల సజీవుల కార్యాలయంలో దరఖాస్తులను పరిశీలించి, అత్యధికంగా దరఖాస్తు కొటేషన్ చేసిన జయశేఖర నాయుడుకు రెండు క్యాంటీన్లను శనివారం అప్పగించారు. అన్నపూర్ణ క్యాంటీన్ కు లక్ష పదివేల రూపాయలు నెలకు బాడుగగా నిర్ణయించగా, సంపూర్ణ క్యాంటీన్ కు 45 వేల రూపాయలు నెలకు బాడుగగా అత్యధిక కొటేషన్ చేసిన జయ శేఖర్ నాయుడుకు టెండర్ ను ఖరారు చేసారు. ఎంతో కాలంగా వర్సిటీ క్యాంటీన్లు మూతపడి ఉండటం విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ఇబ్బందులకు గురయ్యారు. దీంతో వర్సిటీకి కొంతమేరకు ఉపశమనం కలిగిందని సకాలంలో భోజన ఇతర సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని వర్సిటీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. నూతన క్యాంటీన్లో నాణ్యమైన భోజనం, టిఫిన్ టెండర్ లో పలికిన ధరలకు అందుబాటులోకి తీసుకొస్తాయని విద్యార్థి సంఘం నేతలు ఆశిస్తున్నారు.

## ప్రత్యేక అలంకరణలో వన వేణుగోపాలస్వామి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి పాలాభిషేకం చేశారు. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలుగువారి వెలుగుజాడ గురజాడ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** అభ్యుదయకవితా పితామహుడు, సంఘసంస్కర్త గురజాడ అప్పారావు 162 జయంతిని పురస్కరించుకుని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పాతవీరాపురం విద్యార్థులు మానవ హారంగా నిలబడి దేశమును ప్రేమించమన్నా మంచియన్నది పెంచుమన్నా అనే గేయాన్ని సామూహిక గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ ఆధ్వర్యం లో ముందుగా గురజాడ అప్పారావు చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెలుగు పండితులు డాక్టర్ దేవరాజులు మాట్లాడుతూ సాంఘిక దురాచారాలైన అంటరానితనం, కన్యాశుల్కం, బాల్య వివాహం వంటి దురాచారాల పైన తన రచనల ద్వారా పోరాటం చేసిన సాహితీ కారులు, జాతీయ భావాలను గుండె నిండా నింపుకున్న నవ్యమార్గ నిర్దేశికుడు, కులవ్యవస్థను చీల్చి చెండాడుతూ మానవతావాదానికి పెద్దపీట వేసిన దార్శనికుడని, తెలుగువారి వెలుగుజాడ గురజాడ అని పేర్కొన్నారు. రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సౌజన్యంతో వ్యాసరచన,వక్తృత్వం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరి ఉపాధ్యాయులు డాక్టర్ దేవరాజులు, వెంకటేశ్వర్లు, ఉషారాణి, శ్రీహరి,సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న తపశ్య విద్యార్థులు

**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం అధికారుల సహకారంతో విమానాశ్రయ ఆవరణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న డా. బషీర్ యొక్క తపస్య పాఠశాల విద్యార్థులు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విమానాశ్రయ టెర్మినల్ ప్రాంగణం అంతా శుభ్రం చేసి చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విమానాశ్ర అధికారులు మాట్లాడుతూ... విమానాశ్రయంలో పిల్లలు పరిసర ప్రాంతాలంతో సుప్రపరిచి నూతన మొక్కలు నాటడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ నేడు ఈ పిల్లల ద్వారా అవకాశం కల్పించినందుకు విమానాశ్రయ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.



# తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా చేసి కమిషన్లు దండుకున్న వైకాపా నాయకులుకు ఉరిశిక్ష విధించాలి

## – బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కలియుగ వెంకటనాధునికి అపచారం చేసిన వారు నామరూపాలు లేకుండా పోతారని, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆయన బృందానికి అదే గతి పడుతుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తిరుమల లడ్డును అపవిత్రం చేయడాని తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటి అపచారాలకు పాల్పడిన వారిని బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి బిజెపి కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ విలేకరులతో మాట్లాడుతూ తిరుమల లడ్డు అంటేనే ప్రపంచవ్యాప్తంగా భక్తులకు భక్తిశ్రద్ధలతో కూడిన ఎంతో ప్రీతికరమన్నారు. అలాంటి లడ్డును అపవిత్రం చేస్తూ కల్తీ విషపూరిత నూనెలతో తయారు చేయడం క్షమించరాని నేరం అన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, అప్పటి చైర్మన్లు, అప్పటి ఈవో ఏఈవోలు కుమ్మక్కై కమిషన్ కోసం నాణ్యతలేని నాసిరకం కల్తీ నెయ్యి వినియోగించి లడ్డు తయారు చేయడం హిందూ భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది అన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీయాలను కుట్రలో భాగంగానే ఇలా చేశారని ఆరోపించారు. మతాలకు అతీతంగా అందరూ స్పందిస్తున్నారని వైసీపీ నాయకులను, సీఎం జగన్మోహన్ రెడ్డిని ఎక్కడెక్కడ పేడతో కొట్టి రాళ్లతో కొట్టాలని, ఇలాంటి దుర్మార్గులను క్షమించరాదని దుయ్యబట్టారు. తిరుమలలో లడ్డును అపవిత్రం చేసిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అతని దోపిడీ ముఠాని కఠినంగా శిక్షించాలని, వీరికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి, గరికపాటి రమేష్ బాబు, అమర్నాథ్, గోపాల్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుల జన గణన కోసం.. మహాధర్నాకు తరలిరండి



**తిరుపతి ప్రెస్క్లబ్, మేజర్ న్యూస్:** కుల జనగణన నిర్వహించాలని డిమాండ్ చేస్తూ..అక్టోబర్ 10 వ తేదీ విజయవాడ మహా ధర్నాకు తరలిరావాలని...బీసీల సమస్య యావత్ భారత దేశ సమస్య అంటూ ఏపీ బహుజన సమాజ్ పార్టీ తిరుపతి జిల్లా నాయకులు రిటైర్డ్ జడ్జి గుర్రప్ప, సురేంద్ర, ప్రభాకర్, వెంకటేష్, వేణుగోపాల్ రాజు, మధు,భాస్కర్,మహేష్, సంపత్,శశి కుమార్ తదితరులు పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్క్లబ్లో శనివారం మీడియా ముందు ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం వీరు మాట్లాడుతూ.. తమ నేత మాన్యశ్రీ కాన్షీరామ్ వర్ధంతి సందర్భంగా.. బీసీ సంఘాలన్నీ ఐక్యమై కుల, విద్యార్థి,ఉద్యోగ,బిసి సంఘాలు..ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## వరద బాధితులకు ఆర్థిక సహాయం



**పలమనేరు, మేజర్ న్యూస్:** వరద బాధితులకు సహాయార్థంగా పలమనేరు భేరి సంఘం నాయకులు 50వేల చెక్కును ఎమ్మెల్యే ఎన్. అమర్నాథరెడ్డికి శనివారం అందించారు. ఆ మేరకు పలమనేరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో భేరి సంఘ అధ్యక్షులు బీఆర్సి కుమార్, ప్రధాన కార్యదర్శి జగన్నాథం, ట్రెజరర్ సోమశేఖర్, నాయకులు కూర్నిపల్లి గవన్న, బాలన్న, రెడ్డెప్ప, మల్లి, ప్రణీత్, ప్రవీణ్, బాలాజీ తదితరులు రూ. 50 వేల చెక్కును ముఖ్య మంత్రి సహాయానిదికి పంపాలని ఎమ్మెల్యే ను కోరారు.

## మన దేవాలయాల్ని మనమే రక్షించుకోవాలి

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:** హిందువు అనే వాడు ప్రతి ఒక్కరూ బొట్టు పెట్టుకోవాలని..అలాగే దేవాలయాల పరిరక్షణ కోసం ముందుండాలని..రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్రంట్ జాతీయ కన్వీనర్ కేబిసిపి.సాయి స్వామి పిలుపునిచ్చారు.తిరుపతి ప్రెస్ క్లబ్లో శనివారం మీడియా ముందు..ఫ్రంటు సభ్యులు వెంకటరమణ,ప్రసాద్, మధు,జయచంద్ర, ఆదిశేషు, రాజేంద్రప్రసాద్ తదితరులతో కలిసి సాయి స్వామి మాట్లాడుతూ..రాష్ట్రంలో ఆలయ వ్యవస్థ అస్తవ్యస్తంగా అయిందన్నారు.దేవాలయాల ట్రస్ట్ బోర్డులలో అనుభవ్యజ్ఞులనే ఏర్పాటు చేయాలని,అలాగే ప్రతి ఆలయానికి వేద పాఠశాలను అనుసంధానం చేసినఎడల స్వామి వారి కెమికల్ ల్యాబ్ లకు మరియు ఆలయ అభివృద్ధికి దోహదపడేలా ఉంటుందన్నారు. తాను 4 దశాబ్దాల నుండి టిడిపి అభిమానినన్నారు.తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాలు,దర్శనాలు తదితర వాటిపై విమర్శలు రావడం బాధాకరమైన విషయం అన్నారు.భక్తుల మనోభావా లు దెబ్బ తినకుండా చూడాలని.. ప్రతిపక్ష,పాలక పక్ష పార్టీలను కోరారు.




## బంధు జనంతో..కొండను లూటీ చేసిన జగన్




**తిరుపతి ప్రెస్క్లబ్ మేజర్న్యూస్:** మాజీ సీఎం వైయస్ జగన్..ఆయన బంధు ఘనంతో కలిసి తిరుమల శ్రీవారి పాలకమండలి ద్వారా కొండను దోచేశారని ..తెలుగుదేశం పార్టీ నేతలు నరసింహ యాదవ్, ఆర్ సి.మునికృష్ణ తదితరులు ఆరోపించారు.తిరుపతి ప్రెస్క్లబ్లో శనివారం మీడియాతో వీరు మాట్లాడుతూ..సాక్షాత్ శ్రీవారి ఆలయంను అమరావతి రాజధానిలో నిర్మించాలని తెలుగుదేశం ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తే..ఆ స్థలాన్ని కాస్త తగ్గించిన జగన్ కు హిందువులపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని దుయ్యబట్టారు.శ్రీవాణి నిధుల కుంభకోణం, అన్యమత ప్రచారాలు, లడ్డు నేతిలో కల్తీ అవినీతి ఇలా ఎన్నో కొండపై దారుణాలు.. వైసీపీ పాలనలో జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి అంతా ఫ్యాన్ పార్టీ నేతలే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఆ ధర్మా .. భక్తులకు సమాధానం చెప్పాలి




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారి ఆలయ పవిత్రతను, సాంప్రదాయాలను, గత 5 సం'ల వైకాపా పాలనలో భ్రష్టు పట్టించారని, కమిషన్లకు కక్కుర్తి పడి పవిత్రమైన శ్రీవారి లడ్డులో అపవిత్రమైన పదార్థాలను కలిపి కోట్లాదిమంది హిందువుల మనోభావాలను కించపరిచిన అ"ధర్మారెడ్డి"పర్చేసింగ్ కమిటీలో సభ్యులుగా ఉన్న టిటిడి బోర్డు సభ్యులు ముగ్గురు, టీటీడీ ప్రధాన గణాంకాధికారి, జిఎం ప్రొక్యూర్మెంట్, సంబంధిత విజిలెన్స్ అధికారులు వెంటనే కోట్లాదిమంది భక్తులకు సమాధానం చెప్పాలని బిజెపి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. టిటిడి అక్రమాలపై రాష్ట్రపతి, ప్రధాని గవర్నర్ ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రిలకు సమగ్ర సమాచార తో కూడిన పత్రాలను పంపుతూ కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులను కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. గత బోర్డు లో కొనుగోలు కమిటీలో ఉన్న బోర్డు సభ్యుల పేర్లు బహిర్గతం చేయాలన్నారు. తిరుమలలో సకల శాఖల అధికారిగా పెత్తనం చెలాయించిన ఆ ధర్మా జగన్ మోహన్ రెడ్డి అండతో ఆలయ అర్చకులను కించపరుస్తూ మాట్లాడి ఉద్యోగస్తులను వర్గాలుగా విభజించి తన భజనపరులైన కొంతమంది ఉద్యోగస్తులచే స్థానికులపై నోరు తెరవనీయకుండా అణిచివేసే ప్రయత్నం చేసి విఫలమయ్యాడన్నారు. శ్రీవారి భక్తులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయడం లాంటి దుర్మార్గమైన పనుల కారణంగా జగన్మోహన్ రెడ్డి రాజకీయ జీవితం అంధకారమైందన్నారు. టీటీడీ మార్కెట్ గోడౌన్ కేంద్రంగా స్థానిక బ్రోకర్లు గోడౌన్ లో పనిచేస్తున్న కొంతమంది అక్రమార్కులతో చేతులు కలిపి టిటిడి ఖజానాకు గండి కొట్టారన్నారు. టిటిడి మార్కెటింగ్ గోడౌన్ లో సుదీర్ఘకాలంగా పనిచేస్తూ అవినీతిని ప్రోత్సహిస్తున్న కొంతమంది చిన్న,పెద్ద స్థాయి అధికారుల ఆస్తులను జప్తు చేయాలని, వారికి సహకరించిన కీలక విజిలెన్స్ అధికారులను సస్పెండ్ చేయాలని నవీన్ డిమాండ్ చేశారు.

# నా సేన... నా వంతు రూ.2లక్షలు విరాళం

### గిరీష్ ఎలా ఉన్నావ్... డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆత్మీయ పలకరింపు

**గూడూరు, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ నాయకులు కొణిదల మునిగిరీష్ 2 లక్షల రూపాయల విరాళాన్ని పార్టీఅధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు అందచేశారు. శనివారం ఉదయం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ విభాగం అధ్యక్షులు వేములపాటి అజయ్ కుమార్ సారథ్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపముఖ్యమంత్రి తనను కలిసేందుకు వచ్చిన ముని గిరీష్‌ను ఏం గిరీష్ ఎలా ఉన్నావు అంటూ పలకరించడంతో ఒక్కసారి సంభ్రమాశ్చర్యాలకు లోనైనట్లు మునిగిరీష్ పేర్కొన్నారు. చిరంజీవి కొణిదల కుటంబనికి అభిమాన సంఘం నాయకుడిగా 15 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఆనాటి జ్ఞాపకాలను పవన్‌కళ్యాణ్ గుర్తు చేసుకున్నట్లు తెలిపారు. గతంలో చిరంజీవి యువత ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాలు, ప్రజారాజ్యం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి యువరాజ్యం విభాగంలో జిల్లా కార్యదర్శిగా పనిచేసిన విషయాలను పవన్‌తో పంచుకున్నారు. గతంలో గూడూరుకి తొలిసారి పవన్ కళ్యాణ్ విచ్చేసిన సందర్భాన్ని మునిగిరీష్ గుర్తు చేయగా పవన్ అప్పటి జ్ఞాపకాలను వ్యక్తం చేశారు. మునిగిరీష్ మాట్లాడుతూ తమ అభిమాన నేతను15 సంవత్సరాల తర్వాత కలుసుకున్నప్పటికీ, పేరు పెట్టి సంబోధించడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. నేటి రాజకీయాలలో ఎంతో నిజాయితీ, నిబద్ధత కలిగినటువంటి అరుదైన రాజకీయనాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. అలాంటి నాయకుని నాయకత్వంలో పనిచేయడం ఎంతో గర్వంగాను, సంతోషంగాను ఉందని తెలియజేశారు.



# తిరుమల పవిత్రతకు కట్టుబడి ఉందాం : కామిరెడ్డి

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు వెలసి ఉన్న తిరుమల పవిత్రక్షేత్రం పవిత్రతకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని వైసీపీ సీనియర్ నేత, మాజీ నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమల లడ్డు ప్రసాదంపై అధికార పార్టీ చేస్తున్న ఆరోపణలు వాస్తవం లేదని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బ తీసేందుకు పన్నిన కుట్రలో భాగమే అన్నారు. తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి టిటిడి బోర్డు చైర్మన్ లుగా పరమ భక్తుడైన వైవి.సుబ్బారెడ్డిని, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని ఎంపిక చేయడం ఇందుకు నిదర్శనం అన్నారు. గతంలో టీటీడీ బోర్డు చైర్మన్‌గా ఉన్న వాళ్ళిద్దరూ హిందూ ధర్మాన్ని పాటిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హరిజనవాడలో గుళ్ళు గోపురాలు కట్టించి హరిజనులకు కళ్యాణాలు చేసిన ఘనత చైర్మన్‌లదని వారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి నాయకులు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి తిరుమలను అడ్డం పెట్టుకొని వైసీపీని దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు.ఇకనైనా ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడేందుకు అధికార పార్టీ నేతలు కృషి కృషి చేయాలని అన్నారు.



# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్దాం

### గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వంద రోజుల తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్దామని అధికారులకు గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ సూచించారు. శనివారం వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం గ్రామంలోని ప్రజాదర్బార్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అధికారులు సత్వరమే పరిష్కరించాలన్నారు, మండలంలోని పేదల భూములు ఎవరు కబ్జా జరిగితే ఊరుకునేది లేదని, ఎలాంటి వారినైనా వదిలి పెట్టేది లేదన్నారు. తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు, రెవెన్యూ అధికారులు ప్రజలతో మమేకమై తక్షణమే పేదల యొక్క పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు వందరోజుల పాలనలో సపరి పాలన అందేయడంతో పాటు చెప్పిన విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. గత ఐదేళ్లలో దౌర్జన్యాలు, దుర్వినియోగంపై తాను స్పందించనని, నా దృష్టికి వస్తే ఆ సమస్యను పరిష్కరిస్తానని ప్రజా వేదికలో ప్రజలకు ఎమ్మెల్యే హామీ భరోసా ఇచ్చారు. రానున్న వర్షాకాలంలో అధికారులు అప్రమత్తమై ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు, డిసెంబర్ నుండి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు తెలిపారు, అదేవిధంగా కొత్తగా రేషన్ కార్డులు మంజూరు అవుతాయి అన్నారు, గత ఐదేళ్ల కట్టుకున్న పేదలు పక్కా గృహాలకు బిల్లులు పడుతున్నాయన్నారు, 2025 ఏప్రిల్ నుండి అర్హులైన ప్రతి పేదవాడికి మూడు సెంట్లు ఇంటి నివేశ స్థలంతో పాటు, రూ.4.30లక్షలతో పక్కాగృహం కూడా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. చెప్పిన విధంగా చేయడం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నైజం అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సునీల్ కుమార్‌కు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకాడు తాసిల్దార్ రామయ్య, ఎంపీడీఓ మనోహర్ గౌడ్, ఇరిగేషన్ ఈఈ రత్నరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మధు రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి,టీడీపీ నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, ఏవో దీప, పిఆర్ ఏఈ కిరణ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సురేష్, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, మండల బిజెపి అధ్యక్షుడు మల్లీ ప్రసాద్, జనసేన మండల అధ్యక్షులు రౌతు శివకోటి, మాజీ జడ్పిటిసి సభ్యురాలు ప్రమీల, కోట శ్రీనివాసులు, అన్నమేటి చంద్రయ్య, తీపాలపూడి రమణయ్య, నెల్లూరు సుధాకర్ రెడ్డి, దువ్వూరు వెంకట రమణారెడ్డి, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# శనీశ్వర స్వామికి బంగారు ఆర్చ్

### దాతకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అభినందనలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శనీశ్వర స్వామికి బంగారు పూతతో కూడిన ఆర్చిని దాతలు చేయించారు. తమిళనాడుకు ఏఎంఆర్ సంస్థ మనోజ్, మహేష్ దాతలు శనీశ్వరస్వామికి బంగారు ఆర్చి విరాళంగా చేయించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి బంగారు ఆర్చిని ఆవిష్కరించారు. దాతలు ఎంతో భక్తి శ్రద్ధలతో ముందుకు వచ్చి సుమారు కోటి రూపాయలు వెచ్చించి బంగారు ఆర్చిని తయారు చేసి ఇవ్వడం అభినందనీయమని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శనీశ్వర భగవాన్‌కు తమిళనాడుకు ఏఎంఆర్ సంస్థ అధినేత మనోజ్, మహేష్ దాతలుగా వ్యవహరించి సుమారు కోటి రూపాయలు వ్యయంతో బంగారు తాపడంతో ఆర్చి చేయించారు. శనీశ్వరుని భగవాన్ మూలవిరాటు చుట్టూ బంగారు తాపడం చేసిన ఆర్చిని ఆకర్షణీయంగా శోభితంగా కళాకారుడు గిరిప్రకాష్ ఆధ్వర్యంలో అద్భుతంగా తీర్చిదిద్దారు. ఈ బంగారు ఆర్చిని శనివారం దాతలతో కలిసి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. శనీశ్వర భగవాన్ అభిషేక సేవలో పాల్గొని విశేష పూజలు జరుపుకున్నారు. అనంతరం దాతలను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామి వారి చిత్ర పటాన్ని బహుకరించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ శనీశ్వర భగవాన్‌పై అత్యంత భక్తి శ్రద్ధలతో తమిళనాడుకు చెందిన మహేష్ మనోజ్‌లు ముందుకు వచ్చి బంగారుతో ఆర్చి చేసివ్వడం, అది తన హయాంలో పూర్తయ్యి దేవస్థానానికి అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎన్‌వివిస్ మూర్తి, శ్రీకాళహస్తి పట్టణం తెలుగు దేశం నాయకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**గూడూరు నియోజకవర్గం :**
1. కోట

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. డక్కలి, 2.బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.పాకాల, 2.చిన్న గొట్టికల్లు, 3.ఎర్రావారి పాలెం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## గత వైసిపి పాలనలో లడ్డూ పవిత్రతను దెబ్బతీశారు

**-బత్తిన మధుబాబు ఆగ్రహం**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రపంచ నలుమూలల్లో ఉన్న హిందువులు ఆరాధ్య దైవంగా భావించే తిరుమల శ్రీవారి లడ్డు పవిత్రతను దెబ్బతీశారని శ్రీవారి భక్తుడైన బత్తిన మధుబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం స్థానిక ప్రెస్క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కోట్లాదిమంది భక్తులు భక్తితో, ప్రీతితో స్వీకరించే..లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేసి, ఆ లడ్డు పవిత్రతను మంట గలిపారని మండిపడ్డారు.రాష్ట్రవ్యాప్తంగా వందలాది దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం,రథాల దహనం వంటి దుర్మార్గ చర్యలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు.ఆఖరికి తిరుమల ఆలయాన్ని సైతం సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు.ఇన్ని పాపాలు చేసిన వైసీపీ నేతలకు ఆ పార్టీ అధినేతకు ఆ ఏడుకొండలవాడే తగిన శాస్తి చేస్తాడని హెచ్చరించారు. సమావేశంలో హిందూ సమాజ్ యువకులు..జెన్ స్పోర్ట్స్ కిరణ్,కృష్ణ ,హిమవంతు,కిషోర్ ,లీల,నిర్మల రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపయ్య నిమజ్జనం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ఉన్న తదితర ప్రాంతాలలో వినాయక చవితి 15రోజు ముగియడంతో శనివారం దాదాపు గణనాథుని విగ్రహాలు నిమజ్జనానికి తరలించారు. భక్తులు వినాయక నిమజ్జన యాత్ర ర్యాలీని అట్టహాసంగా కొనసాగించారు. 15 రోజులు పాటు వివిధ రకాల పూజలతో ఘనంగా పూజించిన గణేషుడికి భక్తులు వీడ్కోలు పలికారు. గణపతి బప్పా ఒరియా అంటూ డ్రమ్స్, కోలాటలు, చెక్క భజనలు, మేల తాళాలు, డిజె సౌండ్ సిస్టం వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామపురవీధులలో సంబరాలు చేస్తూ నిమజ్జన కార్యక్రమానికి తరలించారు. కొన్ని చోట్ల వినాయకుడి 20 కిలోల లడ్డును భూపాల్ రెడ్డి అందించారు నిమజ్జన ప్రాంతంలో సాంస్కృతిక నృత్యాలతో అలరించారు. సి హనుమంతప్ప, ఎస్సై రాజ్ కుమార్ గట్టి బందోబస్తు నిర్వహించారు.

## తొండమాన్ పురంలో తిరుమల తిరుపతి లడ్డూలు విక్రయాలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి తొండమాన్ పురంలో శ్రీకాళహస్తి మండలం ఈ ప్రాంత భక్తులు సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం వారు శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం లడ్డులు దొరకడం చాలా ఆనందంగా ఉందని టీటీడీ దేవస్థానం పెరిటాసి నెల మొదటి శనివారం సందర్భంగా నేడు 450 తిరుమల లడ్డులను భక్తులకు అందుబాటులో ఉంచారు. చుట్టు పక్కల గ్రామాలు భక్తులు స్వామి వారిని దర్శించుకుని లడ్డులు ప్రసాదం తీసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. తిరుమలలోమాత్రమే దొరికే ఈ లడ్డునేడు తొండ మాన్ పురం లో దొరకడం చాలా ఆనందంగా ఉందని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు. ఏఈవో కోనేటి సుబ్బరాజు. టెంపుల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ రెడ్డి. సదాశివ తదితరులు పాల్గొన్నారు.



## ఉర్దూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

**- రూటా జిల్లా అధ్యక్షులు మునీర్ అహ్మద్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఉర్దూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించవలసిందిగా రూటా జిల్లా అధ్యక్షుడు మునీర్ అహ్మద్ రాష్ట్ర విద్య ఐటీ శాఖల మంత్రి లోకేష్ బాబు ను అభ్యర్థించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాళ్యం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో భాగంగా రాష్ట్ర విద్య ఐటీ శాఖల మంత్రి లోకేష్ ను కలసి రూట జిల్లా అధ్యక్షులు మునీర్ అహ్మద్ శుభాకాంక్షలు తెలియజేసి, ఉర్దూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ కు వివరించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సత్వరమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారన్నారు.

## విద్యార్థులకు పోలీసుల అవగాహన సదస్సు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** సమాజ సేవ, ప్రజాశేయస్సే పరమావధిగా భావించి ప్రస్తుత సమాజంలో పెను భూతాలుగా పరిణమిస్తున్న మత్తు పదార్థాలు, సైబర్ క్రైమ్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు వాటి నివారణ మార్గాలు, పోక్సో చట్టం దాని ఆవశ్యకత, రహదారి భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వాడకం యొక్క ఆవశ్యకతలను గురించి అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యపరిచి ఆదర్శవంతమైన నవ సమాజ నిర్మాణం కోసం జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో అహర్నిశలు జిల్లా పోలీసులు పనిచేస్తున్నారని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు శనివారం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఏర్పేడు/బి ఎన్ కండ్రిగ పోలీసులు వారు పాపానాయుడు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో జడ్.పి.హై స్కూల్ ప్రాంగణంలో సమావేశమై డ్రగ్స్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, బాలికల సంరక్షణ చట్టం (ఫోక్సో చట్టం), సైబర్ క్రైమ్, రహదారి భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు మొదలగు అంశాలపై పోస్టర్ను ప్రదర్శించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపటి తరం పౌరుల శ్రేయస్సు కోరి ప్రస్తుత సమాజంలో ఉన్న పెనుభుతాల గురించి విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని గుడ్ టచ్ బాడ్ టచ్, మహిళా సంబంధిత నేరాలు, చైల్డ్ అబ్యూస్, చైల్డ్ కిడ్నాపింగ్, సైబర్ క్రైమ్, లోన్ యాప్ మోసాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనకై పాటుపడండి. కుటుంబ సభ్యులతో సంతోషకరంగా జీవించాలని సైబర్ క్రైం ఏ రూపంలో వస్తుందో తెలీదు... అప్రమత్తంగా ఉంటూ నివారించడమే ఉత్తమ మార్గంగా జాగ్రత్త వహించాలని రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించి, రోడ్డు ప్రమాదాలు నివారించడంలో భాగస్వాములు అవ్వండి అని పోలీసులు పిలుపునిచ్చారు. బాలికలు, మహిళలపై జరిగే అఘాయిత్యాల నివారణ చర్యలు ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వివరించారు. బాలికలు మహిళలు ఏదైనా ఆపద సమయంలో డయల్ 100 లేదా 112 లేదా కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 8099999977 లను సంప్రదించి పోలీసులు వారి సహాయాన్ని తక్షణమే పొందాలని సూచించారు. ఈ సృష్టికి మూలం ఒక స్త్రీ కాబట్టి అటువంటి స్త్రీలను కాపాడుకోవాల్సిన మహాతర బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు.

**మత్తు పదార్థాలు దుర్వినియోగం..పర్యవసానాలు**

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి.. ఒక్కసారి అలవాటు పడితే అవి మీ జీవితాన్ని మరియు మీ చుట్టూ ఉన్న వారి జీవితాలను నాశనం చేస్తాయి. మీరు లేదా మీకు తెలిసిన ఎవరైనా వ్యసనంతో ఇబ్బంది పడుతుంటే టోల్ ఫ్రీ నెంబర్ 14446 ను సంప్రదించి సహాయం పొరాలి. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా జిల్లా



పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 80999 99977 కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి. మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

**సైబర్ నేరాలు...**

అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లపై క్లిక్ చేసేటప్పుడు లేదా డౌన్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఓటీపీలను ఎవరితోనూ పంచుకోకూడదు. మొబైల్ దొంగతనం, సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి, వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు.

**రహదారి భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు...**

ద్విచక్ర వాహనంలో రేష్ డ్రైవింగ్ చేయకూడదని, లైసెన్సు లేకుండా లైసెన్స్ లేకుండా బండి నడవడం జరిమానా కట్టవలసి వస్తుందని, అని క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. రహదారిపై మీ కళ్ళ ముందు ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రతి ఒక్కరూ బాధ్యత గల పౌరులుగా ట్రాఫిక్ నియమాలను రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజం నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

**హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత....**

ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు ఎల్లప్పుడూ హెల్మెట్ ధరించండి. అది మీ జీవితాన్ని కాపాడుతుంది. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించవలసిన ఆవశ్యకతను వివరించారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి విపులంగా తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు ఎల్లప్పుడూ హెల్మెట్ ధరించి ఇతరులకు ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల పట్ల తల్లిదండ్రుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని వారి మాటలకు విలువనిచ్చి నడుచుకొని మీ భవిష్యత్తును చక్కదిద్దుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు/బి ఎన్ కండ్రిగ పోలీసులు, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం ప్రజలు మెచ్చిన ప్రభుత్వం

**- తెలుగుదేశం నేత నెమల్లూరు బుజ్జి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ నగర్ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో పట్టణ అధ్యక్షులు గుడిపూడి విజయకుమార్ సూచనలతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, వార్డు ఇంచార్జి, సాంస్కృతిక విభాగం, నెమళ్ళూరు బుజ్జి



ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం గెలిచిన 100 రోజులలో అమలు చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరించి త్వరలో చేపట్టబోయె మంచి కార్యక్రమాలను కూడా వివరించి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ప్రతి ఇంటికి అతికించి, కర పత్రాలను ప్రజలకు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా 100 రోజులలో చేపట్టిన కార్యక్రమాలు మంచుకు కొన్ని మెగా డీఎస్సీ కి నోటిఫికేషన్ ఇవ్వడం, ఎన్టీఆర్ సామాజిక భద్రతా ఫించర్లను భారీగా ఏక కాలంలో పెంచడం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చెయ్యడం, అన్న క్యాంటిన్ లను పునరుద్ధరించడం, ఒకటవ తారీకునే జీతాలు ఇవ్వడం, రైతులు నుండి ధాన్యాన్ని సకాలంలో కొనడం, శాంతిభద్రతలను కాపాడడం, విపత్తులు సంభవించినప్పుడు వెంటనే ఆలస్యం చేయకుండా ప్రజలను కాపాడడం, ప్రజల ఆస్తులను కబ్జా కాకుండా రక్షించడం మొదలైన వాటిని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ షేక్. ముభారక్, సెక్రటరీలు మౌనిక, శ్రావణి, ముని రాజేశ్వరి, ఋతు రాణి,రాజేంద్ర, ఏఎన్ఎం పావని తెలుగుదేశం పార్టీ నాయకులు పూల శేఖర్, షేక్. సులేమాన్,శివ కుమార్, తేజ, మునిబాబు, కేశవ తదితరులు పాల్గొన్నారు.

## బంధు జనంతో..కొండను లూటీ చేసిన జగన్

**- టిడిపి నేతల ఆగ్రహం**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్ న్యూస్:** మాజీ సీఎం వైయస్ జగన్..ఆయన బంధు ఘనంతో కలిసి తిరుమల శ్రీవారి పాలకమండలి ద్వారా కొండను దోచేశారని..తెలుగుదేశం పార్టీ నేతలు నరసింహ యాదవ్, ఆర్ సి. మునికృష్ణ తదితరులు ఆరోపించారు.తిరుపతి ప్రెస్క్లబ్లో శనివారం మీడియాతో వీరు మాట్లాడుతూ..సాక్షాత్ శ్రీవారి ఆలయంను అమరావతి రాజధానిలో నిర్మించాలని తెలుగుదేశం ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తే..ఆ స్థలాన్ని కాస్త తగ్గించిన జగన్ కు హిందువులపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని దుయ్యబట్టారు.శ్రీవాణి నిధుల కుంభకోణం,అన్యమత ప్రచారాలు, లడ్డు నేతిలో కల్తీ అవినీతి ఇలా ఎన్నో కొండపై దారుణాలు..వైసీపీ పాలనలో జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి అంతా ఫ్యాన్ పార్టీ నేతలే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## లింగ సున్నితత్వం అంశంపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని మహిళా అధ్యయన కేంద్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే.రాణి లింగ సున్నితత్వం అనే అంశంపై శనివారం ఫార్మసీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళల స్థానంను వివరిస్తూ మహిళలు ఎదుర్కొంటున్న అత్యాచారాలను, గృహింస, ఆసిడ్ అటాక్స్, దాడులు, హత్యలు, కిడ్నాప్ మహిళలను, బాలికల అక్రమ రవాణా వంటి సమస్యలను గురించి చర్చించారు. వీటిగల ప్రధాన కారణాం లింగ వివక్షత, లింగ సమానత్వ, నిరక్షరాస్యత, అనారోగ్యము, పేదరికము వంటి వాటిని తెలియజేసి టోల్ ఫ్రీ నెంబర్లను గురించి కూడా వివరించారు. ఇలాంటి సమస్య పునరత్వం కాకుండా వీటిని అరికట్టాలని, ప్రతి మహిళకు ఈ అంశాలపై అవగాహన ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీవిభాగాధిపతి ప్రొఫెసర్ జోష్ణ రాణి, మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్ ప్రీతి, విద్యార్థినులు పాల్గొన్నారు.



## ఈకేవైసీ ఉంటేనే పంట బీమా ఇన్పుట్ సబ్సిడీ వస్తాది

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాలెం పల్లి గ్రామంలో పంట నమోదు ఈ కేవైసీ చేసుకోవాలని వ్యవసాయ ఏడిఏ శివ కుమార్ రైతులకు శనివారం రోజున అవగాహన కల్పించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రైతులు పంట క్రాప్ బుకింగ్ కింద చేసుకున్నా పంటలకు ఈ కేవైసీ చేసుకోవడానికి ఈనెల 23వ తేదీ ఆఖరి రోజు కావడం జరిగిందన్నారు ఖరీఫ్ 2024 సీజన్లో 32 లక్షల 998 రైతులు పంటలు ఈ పంట క్రాప్ బుకింగ్ కింద పుంగనూరు డివిజన్లో 118 ఆర్ఎస్కే ఇన్చార్జిల్ ద్వారా బుక్ చేయబడింది అన్నారు రైతులు ఈ పంట క్రాప్ బుకింగ్ కింద చేసుకున్న పంటకు ఈ కేవైసీ నీ పుంగనూరు వ్యవసాయ డివిజన్ పరిధిలో 29వేల 427 మంది రైతులు ఈ కేవైసీ చేసుకున్నారన్నారు ఇంకా 3571 మంది రైతులు ఈ కేవైసీ చేసుకోవాలన్నారు రైతులు తమ ఆర్ఎస్కే ఇన్చార్జిల ద్వారా తమ ఈ కేవైసీని తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు పంట బీమా గాని ఇన్పుట్ సబ్సిడీ గానీ రైతులకు ప్రభుత్వం నుండి రావడం జరుగుతుందన్నారు లేని పక్షాన ఈ వచ్చే ప్రసక్తి లేదని ఇప్పటికైనా రైతులు ముందుకు వచ్చి ఈ కేవైసీ చేసుకోవాలని కోరుతున్నామన్నారు.

## భక్తి భావం పెంపునకే నగర సంకీర్తన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవారి దర్శనార్థం విచ్చేసి భక్తులలో మరింత భక్తి భావం పెంపొందించేందుకు నగర సంకీర్తన చేపట్టినట్లు సంకీర్తన మండల సభ్యులు మురళి వాసు భరత్ తెలిపారు. ఆధ్యాత్మిక నగరంలో ప్రజలలో భక్తి భావం మరింత పెరగాలని సంకల్పంతో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి నగర సంకీర్తన మండలి ఏర్పాటు చేశారు. అందులో భాగంగా బ్రహ్మోత్సవాల మొదటి శనివారం ఉదయం భజన మండలి కళాకారులు సాంప్రదాయ వస్త్రాలతో గోవిందరాజుస్వామి ఆలయం నుంచి నాలుగు మాడ వీధుల్లో నగర సంకీర్తన చేపట్టారు. నగర సంకీర్తన అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుశీల, ముని కుమారి, పద్మావతి, వేంకటాచలం, జయమ్మ, కల్పన, ఉషారాణి, భరత్, పార్వతి, ధనలక్ష్మి, నిర్మల, వాసు రెడ్డి, మునినాథారెడ్డి, కాస్ప పద్నాభం, చంద్రబాబునాయుడు, చెంగారెడ్డి, శంబోలో హరినాథు, పొన్నాల జేజిరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, పార్వతి, పద్మ, ఉషారాణి, కల్పన, జయమ్మ, మునికుమారి, సుశీల, మహాలక్ష్మి, నరసింహారెడ్డి, నాగరాజు, రాజశేఖర్ రెడ్డి, వాసు, సాయిరెడ్డి కళాకారులు పాల్గొన్నారు.



## ఇది మంచి ప్రభుత్వం.. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం గాంధీ వీధి, ముత్యాలమ్మ గుడి వీధిలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వందరోజుల పాలన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే, గెలిచిన మూడు నెలల కాలంలో నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ 16,437 మంది ఉపాధ్యాయ నోటిఫికేషన్ విడుదల చేయడం, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తారీకు, జీతాలతో పాటు పెన్షన్లు అందించడం, ల్యాండ్ టైటిలింగ్ యాక్‌ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడం లాంటి పథకాలు అమల్లో ఒకటి తీసుకు రావడం దీపావళికి మరికొన్ని పథకాలతో ప్రజల ముందుకు విచ్చేస్తామని తెలిపారు. అనంతరం ఇంటింటికి స్టికర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ పాలకమండలి సభ్యులు కాసరం రమేష్ సచివాలయ సిబ్బంది కామేశ్వర రావు, ప్రవీణ్ రమేష్, రమేష్, గురు ప్రసాద్, అంకమ్మ, సాజిదా బేగం తదితరులు పాల్గొన్నారు.



# కుప్పం పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా క్రీడా దినోత్సవం



**కుప్పం,మేజర్‌న్యూస్:** కుప్పం పబ్లిక్‌స్కూల్‌లో ఘనంగా క్రీడా దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి.సి.ఎన్..విద్యాసంస్థల చైర్మన్ బి. సినాగరాజు పాల్గొని క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంబించారు. ఆయన మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు ఆటలు కూడా అంతే ముఖ్యం అని, శారీరకంగా దృఢంగా ఉండడానికి, ఆరోగ్యం కోసం, ఎదుగుదల కోసం ఆటలు శారీరక వ్యాయామంగా పనిచేస్తాయాన్నారు. పిల్లలు చదువులో రాణించాలంటే శారీరక శ్రమ చాలా అవసరం,కనుక క్రీడల వల్ల ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పెరుగుతాయి అని,సమస్యను పరిష్కరించే సామర్థ్యం, సృజనాత్మకత మెరుగుపడతాయి అని కనుక విద్యార్థులకు చెదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని తెలిపారు. బి.సి.ఎన్ విద్యాసంస్థల చైర్‌పర్సన్ ఎన్.శాంత నాగరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరంగా ఎదగాలంటే క్రీడలను అలవాటు చేయాలలని, ఈ తరం ఎక్కువ పిల్లలు ఒబేసిటీతో బాధపడ్తున్నారు కనుక.. అటువంటి సమస్యలను అధిగమించాలంటే కచ్చితంగా విద్యార్థులకు క్రీడలలో పాల్గొనే అలవాటు చేయాలిని విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు స్పోర్ట్స్ ఉపయోగపడతాయాన్నారు. విద్యార్థులు క్రీడలు ఆడటం వలన జట్టు కృషి, నాయకత్వం, జవాబుదారీతనం, సహనం, ఆత్మవిశ్వాసం వంటి జీవిత నైపుణ్యాలను నేర్పించడంలో వారికి సహాయపడుతుందని కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా.ఎన్.సునీల్ రాజ్ తెలిపారు. వివిధ ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ట్రోఫీ, సర్టిఫికెట్స్ ప్రదానం చేసారు. ఈ కార్యక్రమములో బిసిఎన్ విద్యాసంస్థల సీఈఓ ఎన్.సాగర్ రాజ్, ప్రధానోపాధ్యాయురాలు దమయంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్య ప్రభ, ఆది కేశవుల సేవలు చిరస్మరణీయం

### ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన మాజీ ఎంపీ ఆదికేశవులు నాయుడు కుటుంబం సేవలు చిరస్మరణీయమని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. శనివారం చిత్తూరులో మాజీ ఎంపీ మాజీ టీటీడీ చైర్మన్ డీకే ఆదికేశవులు నాయుడు, మాజీ ఎమ్మెల్యే డిఏ సత్యప్రభల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మురకంబట్టు కూడలి, సీటమ్స్ కళాశాల వద్ద ఆదికేశవులు విగ్రహానికి నివాళులు అర్పించారు. గాంధీ విగ్రహా సర్కిల్ వద్ద బలిజ సంఘం ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం, అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ తాను కూడా ఆదికేశవులును స్ఫూర్తిగా తీసుకొని రాణించినట్లు చెప్పారు. టిటిడి చైర్మన్‌గా తిరుమల పవిత్రతను పెంపొందించడానికి ఆయన కృషి చేశారని కొనియాడారు. తాగునీటి కోసం శ్రీనివాస ట్రస్ట్, సత్యసాయి ట్రస్టు ద్వారా ఆదికేశవులు కుటుంబం ఎంతో కృషి చేసింది అన్నారు. రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా రాజకీయాల్లో తనదైన ప్రత్యేకముద్రను వేసారన్నారు. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో కూడా వ్యాపార, సేవా రంగాల్లో ప్రతిభ చాటారని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ హేమలత, బలిజసంఘం నాయకులు డీకే బద్రీ నారాయణ, కాజూరు బాలాజీ, ఓ.ఎం.రామదాసు, ఆరణి తులసీ రామ్, విశ్వనాథ్, వరదరాజులు, చలపతి, రాధాకృష్ణ, కార్తీక్, లోచన్, నరసింహులు, పెద్ద సంఖ్యలో నేతలు పాల్గొన్నారు.

## రోడ్డుకి ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించండి

### రోడ్డు ప్రమాదాల నివారించండి

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం సురేంద్ర నగరం రోడ్డు నుంచి కృష్ణాపురం వరకు పంచాయతీరాజ్ తారు రోడ్‌లో ఇరువైపులా వర్షా నికి పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో రోడ్డుపై వచ్చే వాహనాలు కనపడక తరచుగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అదేవిధంగా మలుపులు వద్ద కూడా ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రభుత్వం అనేక రకాల ప్రకటన చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగిస్తే ప్రమాదాలు అరికట్టవచ్చని బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్ తెలిపారు. గుంతలమైన తారు రోడ్డును మరమ్మతులు చేపట్టాలన్నారు. మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.



## పీఏసీఎస్ మహాజన సభ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పెళ్లకూరు రైతు బరోసా కేంద్రం నందు చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము ఆధ్వర్యంలో సంఘ పర్సన్ ఇంచార్జి జి.విజయ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మహాజన సమావేశం నిర్వహించారు. వారు రైతులతో మాట్లాడుతూ రైతులు తమ యొక్క ఆధార్ కార్డులు, పాన్ కార్డులు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఇవ్వాలని కోరారు. అలా ఇవ్వని యెడల షేర్ నగదు వారికి తిరిగి ఇచ్చి వారిని తొలగించడం జరుగుతుందని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఇన్చార్జి సీఈఓ రవీంద్ర, ఎన్.డి.సి.సి.బి బ్యాంకు సూపెర్వైసర్ చెంగయ్య, లోకేష్, రైతులు పాల్గొన్నారు.




## వరద బాధితులకు లక్ష విరాళం

**ఐరాల, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం" ఏపీ శాక్స్ ల్యాబ్ టెక్నీషియన్స్, ఎయిడ్స్ కంట్రోల్ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ 124) ఆధ్వర్యంలో కలెక్ట్ చేసిన లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కిఅందించడం జరిగింది. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన. ఎపిఎస్ఏసీఎస్ఎల్‌టిఎస్ యూనియన్ను మంత్రి అభినందదిస్తు ప్రతివొక్కరు ఇలాగే వరద బాధితులకు అండగా నిలబడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.క్రాంతి కుమార్, స్టేట్ జనరల్ సెక్రెటరీ కె .దేవచంద్ర ప్రసాద్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డీ.సుబ్బారావు, స్టేట్ ట్రెజరర్ యం డిజాకీర్ గారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో తమ వంతుగా చిత్తూరు జిల్లా యూనియన్ సభ్యులు తమ విరాళం అందించడం ఎంతో అభినందనీయమని చిత్తూరు జిల్లా కార్యవర్గం ఎఎం రెహ్మాన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, జి.బాలాజీ జిల్లా అధ్యక్షులు,జి.సగేంద్ర జిల్లా జనరల్ సెక్రటరీ,మోహన్ మోహన్ మురళీ జిల్లాట్రేసరర్ తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన మంత్రి నారా లోకేష్‌కి చిత్తూరు జిల్లా కార్యవర్గం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ల్యాబ్ టెక్నీషియన్స్ మరియు ఎయిడ్స్ కంట్రోల్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 124 తరపున ధన్యవాదాలు తెలిపారు.

